


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం, 31 జూలై 2024 పేజీలు : 4

## సైబర్ నేరాల పట్ల

# అదమరిస్తే అంతే సంగతులు

- సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి
- సైబర్ నేరాలు చేసే పైడోఫిలీలు నుంచి మీ పిల్లల్ని రక్షించుకునే బాధ్యత తలిదండ్రులపై ఎంతైనా ఉంది
- అనవసర మెసేజ్‌లు, ఇమెయిల్‌లను తాకకండి
- మీ వ్యక్తిగత వివరాలను ఇతరుల ముందు బహిర్గతం చేయకండి
- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయండి

ఇంటర్నెట్ ఆధారంగా జరిగే వ్యక్తిగత, ఆర్థిక, భద్రత పరమైన సైబర్ నేరాలను(సైబర్ క్రైమ్స్ అంటారు. ఇంటర్నెట్ మాధ్యమం ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని భగ్నం చేయడం, బ్యాంకు ఖాతాలను ఖాళీ చేయడం, భద్రతకు ముప్పు కలిగించడం సైబర్ క్రైమ్ చేసే వారి లక్ష్యం. ఈ నేరాలు ప్రత్యక్షంగా కాకుండా ఆన్ లైన్ ద్వారా సైబర్ క్షేత్రంలో జరుగుతాయి. ఈ నేరాలకు పాల్పడేవారెవరో గుర్తించడం అత్యంత కష్టం. వీటి తీవ్రతకు ప్రపంచ దేశాలన్ని వణికిపోతున్నాయి. రోజురోజుకీ నేరాల తీవ్రత ఊహించనంత వేగంతా విస్తరిస్తోంది. అంచనా ప్రకారం భారతదేశంలో ఏటా 42 లక్షల సైబర్ నేరాలు నమోదవుతున్నాయి. ప్రతి వంద మందిలో ఒకరు సైబర్ నేరాల బారిన పడుతున్నారు. నిమిషానికి 80 మంది ఈ-నేరాల వలలో చిక్కుకుంటున్నారు. వీటివల్ల ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న నష్టం రూ.11,000 కోట్లు . ఇది వ్యక్తిగత స్థాయిలో జరుగుతున్న నష్టం మాత్రమే. ఎరవేసి డబ్బు లాగే స్పామ్ దాడుల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. వైరస్ దాడుల్లో రెండో స్థానంలో ఉంది. అన్ని రకాల సైబర్ నేరాల్లో మూడో స్థానంలో ఉంది.

**మీ వివరాలను సైబర్ నేరగాళ్లు కొనేస్తున్నారు...**

సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్, ఆన్లైన్ వెబ్ సైట్ వంటి చోట్ల ఏదో ఒక సర్వే చేస్తున్నామని నమ్మబలుకుతుంటారు. ఈ-మెయిల్ ఐడీ, సెల్‌ఫోన్ నెంబరు రాసి డబ్బాలో వేస్తే డ్రా తీసి బహుమతి ఇస్తామని కూడా ఆశపెడతారు. అలాంటి వారికి వివరాలిస్తే, ఇబ్బందే. వారి దగ్గర నుంచి ఈ వివరాలను సైబర్ నేరగాళ్లు కొనేసి తమ పని కానిస్తుంటారు.

2లో

• భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్

# రైతుల ఖాతాలో నేరుగా రుణమాఫీ

- జమ అయ్యేందుకు బ్యాంకర్లు, వ్యవసాయధికారులు చర్యలు చేపట్టాలి
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** రైతు రుణమాఫీ రెండవ విడత లక్ష నుండి లక్ష యాభై వేలు కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు కలిసి హైదరాబాదు నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత వ్యవసాయ, సహకార, శాఖ, బ్యాంకు అధికారులు, రైతు ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమం ద్వారా జిల్లాలోనీ 18మండలాల, 16611 మంది రైతు కుటుంబాలకు 178, కోట్ల 39, లక్షల 509, వేల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. లక్ష నుండి లక్ష యాభై వేల లోపు ఋణలు ఉన్న రైతులకు ఈ రుణమాఫీ వర్తిస్తుందన్నారు. నేరుగా రైతుల ఖాతాలలో జమ అయ్యేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని బ్యాంకర్లు, వ్యవసాయ సహకార శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు నరసింహారావు, అలివేలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, వివిధ సొసైటీల ఛైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ నిర్మాణాల

# కూల్చివేత..

- ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు
- తహసిల్దార్ సుచరిత

2లో



# సైబర్ నేరాల పట్ల అదమరిస్తే అంతే సంగతులు

(మొదటి పేజీ తరువాయి)

**సైబర్ నేరగాళ్లు పంపే ఒక్క ఈ మెయిల్ తో ఖాతా ఖాళీ**

ఫిషింగ్ అటాక్‌లు అంటే మోసపూరితమైన కమ్యూనికేషన్‌లను పంపే పద్ధతి. ఇది సాధారణంగా ఇమెయిల్ ద్వారా చేయబడుతుంది. క్రెడిట్ కార్డ్ మరియు లాగిన్ సమాచారం వంటి సున్నితమైన డేటాను దొంగిలించడం లేదా బాధితుడి మెషీన్‌లో మాల్వేర్‌ను ఇన్‌స్టాల్ చేయడం లక్ష్యం . మేం ఫలానా బ్యాంకు నుంచి మెయిల్ చేస్తున్నాం. భద్రతా చర్యల్లో భాగంగా అందరి వివరాలూ తనిఖీ చేస్తున్నాం. మీ అకౌంట్ నెంబర్, పాస్‌వర్డ్ చెప్తే ఎవరూ టాంపర్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. అంటూ వచ్చే ఈ-మెయిల్‌కు స్పందిస్తే ఖాతా ఖాళీ అయిపోయినట్లే. అలాగే మేము ఫలానా కంపెనీ నుంచి మాట్లాడుతూన్నాం మీకు ఆన్ లైన్ లో బహుమతి గెలుచుకున్నారు. మీ వివరాలు జి మెయిల్ ద్వారా పంపండి మీరు గెలుచుకున్న బహుమతి మీ ఇంటికి పంపిస్తాం అంటూ ఎవరైనా ఫోన్ చేస్తే మీరు అతని మాటలకు లొంగి ఇలా చేస్తే ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రోజుకు ఇలా 98 లక్షల ఫిషింగ్ మెయిల్స్ పంపుతున్నట్లు అంచనా.

**మెసేజ్ ఓపెన్ చేసారా అంతే సంగతులు**

ఫిషింగ్ ఎటాక్ అనేది తమను తాము రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన సైబర్ దాడి యొక్క సాధారణ రకం .మీ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్?కి ఇటీవలి కాలంలో రకరకాల మెసేజ్?లు వస్తుంటాయి. ఇంటి వద్దనే ఉంటూ సింపుల్?గా లక్షలు సంపాదించండి.. ఇందుకు మీరు ఈ లింక్‌లను క్లిక్ చేయండి చాలు.. ఇప్పుడు ఇలాంటి ప్రకటనలే కొంపలు మంచుతున్నాయి. అత్యాశకు పోయి వాటిని క్లిక్ చేశారో ఇక అంతే సంగతి. దీనికి తోడు యాప్‌లో పెట్టుబడి పెట్టండి. టాస్కులు పూర్తి చేస్తే లక్షల్లో డబ్బు ఇస్తాం. కేవలం ఫొటోలకు, వీడియోలకు లైక్ కొట్టి వేలల్లో సంపాదించొచ్చు అంటూ ఇలా సైబర్ నేరగాళ్లు ఎంతోమందిని బురిడీ కొట్టిస్తున్నారు. లక్షల్లో డబ్బును కాజేస్తున్నారు.

**?ఇప్పుడు సైబర్ దాడుల్లో పిల్లలు , యువత నే కీలకం**

పిల్లలపై లైంగిక వేధింపులకు ఇంటర్నెట్ మాధ్యమం ఎక్కువగా ఉపయోగించబడుతోంది. సైబర్ క్రైమ్‌కు చిన్నారులు, యువత బలవుతున్నారు. ప్రతి ఇంటికి కంప్యూటర్ మరియు ఇంటర్నెట్ అవసరం కావడంతో యువత సులభంగా ఇంటర్నెట్‌ను పొందుతున్నారు. ఇంటర్నెట్‌లో అశ్లీల కంటెంట్‌లను సులభంగా యాక్సెస్ చేయవచ్చు. పెడోఫిలీలు అశ్లీల విషయాలను పంపిణీ చేయడం ద్వారా యువతను ఆకర్షిస్తారు. వారు లైంగిక కోరికల కోసం వారిని కలవడానికి లేదా లైంగిక స్థానాల్లో వారి అనుమతితో వారి నగ్న ఛాయాచిత్రాలను తీయడానికి ప్రయత్నిస్తారు. కొన్నిసార్లు పెడోఫిలీలు చాట్ రూమ్‌లలోని యుక్తవయస్కులు లేదా అదే వయస్సులో ఉన్న యువతలను సంప్రదిస్తారు, ఆపై వారు వారితో స్నేహపూర్వకంగా మారడం ప్రారంభిస్తారు. వారి విశ్వాసాన్ని గెలుచుకుంటారు. ఆ తర్వాత పెడోఫిలీలు నెమ్మదిగా లైంగిక చాట్‌ను ప్రారంభిస్తారు. వ్యక్తిగత పరస్పర చర్య కోసం వారిని పిలుస్తారు. ఆ తర్వాత యువతకు కొంత డబ్బు అందించడం లేదా జీవితంలో మంచి అవకాశాలు కల్పిస్తామని తప్పుడు వాగ్దానం చేయడం ద్వారా వారిపై అసలైన దోపిడీ ప్రారంభమవుతుంది. పెడోఫిలీలు యువతను లైంగిక వస్తువులుగా ఉపయోగించడం ద్వారా లేదా ఇంటర్నెట్‌లో విక్రయించడానికి వారి అశ్లీల చిత్రాలను తీయడం ద్వారా లైంగికంగా దోపిడీ చేస్తారు. ఈ మధ్య పిల్లల నుంచి యువత స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగిపోయింది. కరోనా కారణంగా ఆన్ లైన్ క్లాసుల కోసం మొబైల్, ల్యాప్ టాప్ వంటి డిజిటల్ డివైజ్ లను ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఆ తర్వాత కూడా వాటిని వ్యసనంగా మార్చుకున్నారు. దీని పట్ల పిల్లలను జాగ్రత్తగా ఉంచాలి. వారు వాటిలో ఏం చూస్తున్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారా అనే విషయాలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి.

**సైబర్ క్రైమ్స్ నుంచి రక్షణకై బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి**

మీ ఫోన్ లో ఉన్న అన్ని ఆన్ లైన్ అకౌంట్స్‌కి ఒకే రకమైన పాస్‌వర్డ్‌లను వాడకండి. మీ పాస్‌వర్డ్‌లను క్రమం తప్పకుండా మార్చుకోండి. సరళమైనవి కాకుండా క్లిష్టమైన పాస్‌వర్డ్స్‌ను ఉపయోగించండి. అంటే కనీసం 10 డిజిట్స్ ఉండేవే కాకుండా వాటిలో అంకెలు, స్పెషల్ క్యారెక్టర్స్ తో కూడిన పాస్‌వర్డ్ ఉపయోగించడం మంచిది. పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్ అప్లికేషన్ మీ పాస్‌వర్డ్‌లను లాక్ డౌన్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

**సైబర్ మోసానికి గురయ్యామని అనుమానం వస్తే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయండి**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జులై.30/ అక్షరం న్యూస్:** ఎవరైనా బా?ధితులు సైబర్ మోసాల్లో డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 హెల్ప్ లైన్ లేదా.... ఎన్సీఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదు అందిన వెంటనే సంబం?ధిత పోలీసు అధికారితోపాటు బ్యాంకు నోడల్ అధికారికి చేరుతుంది. వెంటనే విచారణ చేపట్టి సంబంధిత అధికారి బ్యాంకు లావాదేవీలకు సంబం?ధించి ఎన్సీఆర్పీ నివేదిక పరిశీలిస్తారు. డబ్బులు మోసపూరితంగా పొందినట్లు గుర్తిస్తే, సీఆర్పీసీ సెక్షన్ 102 కింద అకౌంట్లను ఫ్రీజ్ చేస్తారు .

## కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-30 అక్షరం న్యూస్:** బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారం పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ ఇందులో గత 30 సంవత్సరముల నుండి అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, వీవింగ్ మిల్లు మూత పడ్డాక వారి యొక్క సమస్యలు, వారికి రావాల్సిన పట్టా , ఇతర బకాయిల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్. డి. ఓ. పెద్దపల్లి గంగయ్య , తహసీల్దార్ అంతర్గాం రమేష్, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ ఎస్ చరణ్, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ వేణుగోపాల్ ,అభివృద్ధి అధికారి చేనేత మరియు జౌళి శాఖ కె. శ్రీకాంత్ రెడ్డి బర్మా శ్రీలంక కాందిశీకులు ప్రతినిధులు జె.రామారావు , రవీందర్, స్థానిక కార్మిక యూనియన్ ప్రతినిధి నరసింహా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు, పోతురాజుల విన్యాసాలు




**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి జూలై 30 అక్షరం ప్రతినిధి** :పోతురాజుల సందడి, ప్రజలు కుటుంబ సమేతంగా ఊరేగింపులు, మొక్కులు, డప్పుల కోలహలం నృత్యాలతో శేరిలింగంపల్లి లో ఎల్లమ్మ, పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణం భక్తులతో మారుమోగింది. శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో బోనాల పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ సీ పురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లగండ్ల విలేజ్ ఎల్లమ్మ తల్లి దేవాలయం బోనాల సందర్భంగా విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మియాపూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ బి ఆర్ రాచమళ్ళ వారు నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ఖాజా పాషా, ప్రభాకర్ రెడ్డి, అస్లాం, అజీమ్, శ్రీనివాస్, ఎల్. వెంకటేష్ ముదిరాజ్, రాజు, రాంచందర్, లాల, బాబు జానీ, మొయిస్, దత్త రెడ్డి, శివ ముదిరాజ్, నరసింహ, రాజు, మహాదేవ్ విజయ్, రాజు, పండు, లక్ష్మణ్, టెంపుల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ నిర్మాణాల కూల్చివేత..




**అక్షరంన్యూస్, జవహర్ నగర్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన కాప్రా తహసిల్దార్ సుచరిత. అంబేద్కర్ నగర్ చెరువు కు సంబంధించిన ఎఫ్ టి ఎల్ ల్యాండ్ కబ్జాకు గురవుతుందని స్థానికులు సమాచారం అందించడంతో అంబేద్కర్ నగర్ చెరువు వద్దకు వెళ్లి చెరువు ను పరిశీలించిన అనంతరం అక్రమ నిర్మాణాలుగా గుర్తించి వాటిని వెంటనే తొలగించారు. మరొక అక్రమ నిర్మాణం ఉండగా అందులో ఓ కుటుంబం నివాసం ఉంటున్నారు, వారికి ఒకరోజు టైం ఇచ్చి రేపటిలోగా కాలి చేయాలని చెప్పి వెనుదిరిగి వెళ్లిన కాప్రా తాసిల్దార్ సుచరిత. ప్రభుత్వ భూములలో కానీ చెరువు ఎఫ్టిఎల్ బఫర్ జోన్లలో ఎలాంటి అక్రమ నిర్మాణలు చేపట్టినా సహించేది లేదని ఎంతటి వారిపై అయినా క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, గత నాలుగు నెలలుగా 20 మందికి పైగా కేసులు కూడా నమోదు చేశామని, అక్రమ నిర్మాణాల శాతం కూడా చాలా వరకు తగ్గాయని తాసిల్దార్ సుచరిత తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలత, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన మొండ్రాయి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు




**కొడకండ్ల,జులై30(అక్షరం న్యూస్):** జులై 27న జనగామ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో మొండ్రాయి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనారు. దానిలో భాగంగా అండర్ 16ఇయర్స్ 400 మీటర్స్ రన్నింగ్ విభాగంలో వ్. శ్రావణి, అండర్14ఇయర్స్ 400మీటర్స్ రన్నింగ్ విభాగంలో బి.మానస, అండర్ 14ఇయర్స్ 100మీటర్స్ రన్నింగ్ విభాగంలో టి.అనిల్ రాష్ట్ర స్థాయి ఎంపికై సత్తా చాటారు.రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు ఆగస్ట్ 7న హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగబోవు క్రీడలలో పాల్గొనబోతున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి మంగళవారం రోజున మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలు శారీరక,మానసిక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం మరియు క్రమశిక్షణను అలవరుస్తాయని, విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికవడంలో కృషి చేసిన పీ.డి సైదులు ను మరియు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఫలహారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, బాలింగ్ గౌతమ్ గౌడ్







**శేరిలింగంపల్లి జూలై 30 అక్షరం ప్రతినిధి:** హఫీజ్ పేట్ డివిజన్ తెలంగాణ సంస్కృతి అస్థిత్వకతకు చిహ్నం తెలంగాణ అమ్మవారి బోనాలు, బోనాల పండుగ సందర్భంగా గంగారం పోచమ్మ తల్లి ఫలహారం , తొట్టెలు కార్యక్రమం లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకెపుడి గాంధీ చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ రంజిత్ రెడ్డి హఫీజ్ పేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం కార్యక్రమ నిర్వాహకులు కంది జ్ఞానేశ్వర్ ఇరోవురిని ఘనంగా శాల్వలతో సత్కరించుకోడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవినీతి కార్యదర్శి ...?




**- ప్రభుత్వ భూముల్లో అక్రమంగా డబ్బాలు ఏర్పాటు**
**- మెదక్ కలెక్టర్ కు పిర్యాదు చేసిన గ్రామస్తులు**
**- చీకట్లో పర్మిషన్లు - లక్షలు తీసుకున్న అధికారి**

**మెదక్ బ్యూరో / కౌడిపల్లి,/ జులై 30(అక్షరం న్యూస్ ):** ప్రజాప్రతినిధు ల పదవి కాలం ముగిసిన ఐదు నెలల్లోనే సర్కార్ జాగాల్లో అక్రమంగా డబ్బాలు వెలిశాయి. లక్షలు జేబులు నింపుకునేందుకు ప్రభుత్వ జాగలు బహిరంగంగా అమ్ముకుంటున్నారు. ఇందుకు నిరదర్శనం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కేంద్రంలో విలువైన సర్కార్ భూముల్లో అక్రమంగా డబ్బాలు వెలిశాయి. ఛత్యాలు తీసుకోవాల్సిన గ్రామ కార్యదర్శి వెంకటేష్ అందినకాడికి డబ్బులు తీసుకొన్నట్లు సమాచారం. ప్రధానంగా కౌడిపల్లి



మండల్ మేజిస్ట్రేట్ తహసీల్దార్, పంచాయతీ రాజ్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలకు చెందిన లక్షలాది విలువైన సర్కార్ భూమిలో అక్రమంగా డబ్బాలకు అనుమతి ఇచ్చి లక్షలు వసూల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మండల కార్యాలయానికి రెండు వైపులా అక్రమణకు గురయ్యాయి. ఇప్పటికేయినా జిల్లా అధికారి స్పందించి కౌడిపల్లి కార్యదర్శిని సస్పెండ్ చెయ్యాలని స్థానికులు పేర్కొంటున్నారు.

# ప్రజలకు చేరువలో పోలీసులు






**అక్షరంన్యూస్, జవహర్ నగర్ :** నేర నియంత్రణలో భాగంగా ప్రతిరోజు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జవహర్ నగర్ సీఐ నాగరాజు అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ, భగత్ సింగ్ కాలనీలో పోలీసులతో సైక్లింగ్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవాంఛనీయ సంఘటనలు జరిగే ప్రాంతాళలో విజిబుల్ పోలింగ్ ద్వారా నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చేపడితే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నాగరాజు ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్సై రాము, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా






**శేరిలింగంపల్లి జూలై 30 అక్షరం ప్రతినిధి:**

ఇంద్ర పార్క్ దగ్గర ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు ధర్నా జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు రంగారెడ్డి జిల్లామున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ అన్ని జిల్లాల మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# రైతులు వినూత్న పంటల వైపు అడుగులు వేయాలి

**- రైతులకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం**

**- జిల్లాలో రెండో విడత రైతు రుణమాఫీ లో 16,377 మంది లబ్ధిదారుల**

**- రైతులు రుణమాఫీ ని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్**




**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జులై.30 /అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రెండో విడత రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొన్నారు. మొదటగా హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదల చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలులో భాగంగా ఈరోజు రెండో విడత నిధుల విడుదల లో భాగంగా 1,50,000 లోపు రుణాలు ఉన్న రైతులు అందరికీ తమ ఖాతాల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రెండో విడత రైతు రుణమాఫీ లో భాగంగా16377 మంది లబ్ధిదారుల కు గాను 137,21,96,477 రూపాయలు ఈ రోజు రైతుల ఖాతా ల లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు తమ ఇల్లు మరియు పొలాలలో నీటి కుంటలు ఏర్పాటుకు ఉపాధి హామీ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆ నీటి కుంటల్లో ప్రభుత్వం తరపున ఉచితంగా అజోల్ల నాచు పెంపకం చేపట్టమన్నారు. నీటి కుంటలో కొర్రమీను చేపలు పెంపకం ప్రయోగత్మకంగా చేపట్టాలన్నారు. దీని ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.రైతులు పశు సంపద సంరక్షణలో భాగంగా పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పశువుల కొట్టాలకు తిరిగి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పాతూరు గ్రామంలో రైతులు చేపలు పెంపకం చేపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా దుమ్ముగూడెం లోని రైతులు బాతులు పెంపకం ద్వారా మంచి లాభాలను గడిస్తున్నారని, దేశంలోని చాలా రాష్ట్రాల్లో రైతులు బాతులు పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రైతులు రుణమాఫీ ద్వారా వచ్చిన డబ్బుతో పొలాన్ని సారవంతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన జిల్లాలో రైతుబిడ్డ అంతర పంటలు చేపలు మరియు బాతులు పెంపకం తదితర పంటల ద్వారా సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆదాయం కంటే ఎక్కువ ఆదాయం వ్యవసాయం ద్వారా సంపాదించవచ్చు అని తెలిపారు.రైతులు ధైర్యం చేసి వినూత్న పంటల వైపు అడుగు వేయాలని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీలో ఎటువంటి సమస్య వచ్చినా బ్యాంకర్లు ఏ ఈ ఓ కు తెలియజేయాలని వారు వెంటనే సమస్యను జిల్లా కార్యాలయానికి తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను వినియోగించుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రైతులకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగం మరియు అధికారులు అన్నివేళలా సిద్ధంగాఉంటారని తెలిపారు. అనంతరం రైతు రుణమాఫీ రెండో విడత నిధులు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన రైతులకు కలెక్టర్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎస్ఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార అధికారి ఖుర్షిద్, కెవికె శాస్త్రవేత్త లక్ష్మీనారాయణమ్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పదవి విరమణ పొందుతున్న ఎన్టిపిసి ఉద్యోగ ప్రముఖులు







**జ్యోతి నగర్ జులై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టిపిసి రామగుండం లో ఉద్యోగం చేస్తూ తమ సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకుని బుధవారం 9 మంది ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నారు. వీరికి వీడ్కోలు పలకడానికి యజమాన్యం ఏర్పాట్లు చేస్తోంది. పదవీ విరమణ పొందుతున్న వారిలో ప్రస్తుతం రామగుండం ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం జె నాయుడు ఉన్నారు. 1982లో ఉద్యోగి గా ఎన్ టి పి సి లో చేరిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ సూపర్వైజర్ ఆ తర్వాత అధికారిగా పదవి విరమణ పొందుతున్నారు కేవలం ఉద్యోగం గానే కాకుండా యూనియన్ కార్యక్రమాల్లో కూడా ఆయన ముందున్నారు తను నలభై నాలుగు సంవత్సరాలు జీవితంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రారంభించి సూపర్వైజర్ అసోసియేషన్ లో ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడిగా దాదాపు పది సంవత్సరాలు కొనసాగారు. అనంతరం ఆయన అధికారిగా మూడు సంవత్సరాలు సింహాద్రిలో పని చేశారు మళ్లీ రామగుండం యూనిట్ కు బదిలీపై వచ్చిన ఆయన అధికారుల సంఘంలో చురుకుగా పాల్గొన్నారు రెండు సంవత్సరాల క్రితం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన తర్వాత అధ్యక్షుడిగా కూడా విజయం సాధించారు రామగుండం ఎన్టిపిసి అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఆయన రెండు సంవత్సరాలు పనిచేశారు. ఇలాంటి వివాదాలకు వెళ్లకుండా యజమాన్యంతో సవ్యమైన రీతిలో చర్చలు జరిపి అనేక సమస్యలు పరిష్కరించారు.

## ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వివిధ పదవులు చేపట్టిన కందుల స్వామి

ఎన్టిపిసి రామగుండంలో 1989లో ఉద్యోగంలో చేరిన రామగుండం కు చెందిన కందుల స్వామి తొలుత టిఎన్టియుసి లో చురుకుగా పాల్గొన్నారు ఆ తర్వాత అతను స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శిగా పలుసార్లు పనిచేశారు గుర్తింపు యూనియన్ లో వెల్ఫేర్ సెక్రటరీగా ప్రారంభించిన తన జీవితంలో ముఖ్యమైన ప్రధాన కార్యదర్శి పదవి, వర్కింగ్ ప్రెసిడెంట్ లాంటి పదవులు అలంకరించారు. టిఎన్టియుసి నుంచి ఆయన కాలక్రమేనా ఐ ఎన్ టి యు సి లో చేరారు. గుర్తింపు యూనియన్ లో దాదాపు పది సంవత్సరాలుగా ఆయన వివిధ హోదాల్లో పనిచేసి అందరి ఆదరణలు పొందారు.

## పౌర సంబంధాల అధికారిగా పదవీ విరమణ పొందిన విష్ణువర్ధన్

వరంగల్ కు చెందిన ఎర్రబెల్లి విష్ణువర్ధన్ రావు 1985లో ఎన్టిపిసిలో చేరి ఉద్యోగిగా సూపర్వైజర్ గా జీవితాన్ని కొనసాగించి అధికారిగా పదవీ విరమణ చేస్తున్నారు ఆయన సర్వీసులో చివరి 10 సంవత్సరాలు ఎన్టిపిసి పౌర సంబంధాల శాఖలో పనిచేసే మంచి పేరు తెచ్చుకున్నారు. యజమాన్యానికి పాత్రికేయులకు మధ్య వారధిగా ఉండే ప్రజా సంబంధాల శాఖలో ఆయన పాత్రికేయులతో సత్సంబంధాలు కొనసాగించారునేను నా జీవితంలో ఒక కీలకమైన మైలురాయిని చేరుకున్నాను. దాదాపు 39 సంవత్సరాల 6 నెలలు పదవీకాలం పూర్తి చేసిన తరువాత ఎన్టిపిసి నుండి నేడు పదవీ విరమణ పొందుతున్నాను. 23 జనవరి 1985 న గ్రేడ్ -4 కార్మికుడిగా ఎన్టీపీసీ లో ప్రారంభించిన నేను, ఈ రోజు, ఎస్ ఎల్ పి సి అధికారి గా పదవీ విరమణ చేస్తూ, సవాళ్లు, అభివృద్ధి మరియు అపారమైన సంతృప్తితో కూడిన నా ప్రస్థానాన్ని చూసి గర్వపడుతున్నాను. నా పదవీ కాలంలో, నాకు రెండు విభాగాల్లో పని చేసే అదృష్టం కలిగింది. మొదటి 29 సంవత్సరాలపాటు హెచ్ఆర్-ఇడిసి విభాగంలో పని చేసిన తర్వాత మిగిలిన 10 సంవత్సరాలు పి ఆర్ విభాగంలో సేవలు అందించినందుకు సంతోషంగా ఉంది అని ఆయన చెప్పుకొచ్చారు

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపేట



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 30(అక్షరం న్యూస్):** రెండవ విడత రుణమాఫీ రైతుల రుణ ఖాతాల్లో జమ కావడంతో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు రైతువేదికలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు హజరైన రైతులకు, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ పై వివరించారు. భీమదేవరపల్లి మండలంలో 1312 మంది రైతులకు వారి ఖాతాల్లో రూ .1 లక్ష యాభై వేల లోపు రుణమాఫీ నగదు జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో సైతం రైతు సంక్షేమానికి పెద్దపేట వేసిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి రెండవ విడత రూ. 1.50 లక్షలు రైతుల రుణ ఖాతాల్లో జమచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అఫ్జల్ పాషా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, బ్యాంకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూలై 30/ అక్షరం న్యూస్ :** మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోనీ శ్రీరామ్ నగర్ కాలనీలో గల కారుణ్య చిల్డ్రన్స్ హోమ్ లోని 54 మంది అనాధ పిల్లలకి నిత్యవసర వస్తువులు మంచి నూనె, కందిపప్పు, ఉల్లిపాయలు , కారం , పసుపు ఇడ్లీ రవ్వ , జిలకర , గోధుమ రవ్వ, బొంబాయి రవ్వ , మైసూర్ పప్పు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయాన్ని కల్పించి బాగోగులు చూసుకుంటూ విద్యాబుద్ధులు నేర్పుతున్న ఆశ్రమ నిర్వాహకులు ఆవులూరి.సునీల్ చేస్తున్న సేవ చాలా గొప్పదని కొనియాడారు. ఈ ఆశ్రయంలోని పిల్లలకు సహాయ సహకారాలు అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు బి.సాయి కుమార్, చోళ ఇన్స్యూరెన్స్ మేనేజర్ బాలరాజు, కోమటిరెడ్డి. చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ ఓర్వలేక తప్పుడు ప్రచారాలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 30/ అక్షరం న్యూస్ :** అసెంబ్లీ ప్రాంగణంలో సహచర ఎమ్మెల్యేలతో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడితే , తమ స్వలాభం కోసం- స్వార్థ బుద్ధి కోసం ఎదుట వ్యక్తిపై అబద్ధపు ప్రచారాలను చేసి పైశాచిక ఆనందం పొందుతున్న టిఆర్ఎస్ నాయకుల అల్ప బుద్ధి ప్రజలు గమనిస్తున్నారని, అనుక్షణం ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్న డాక్టర్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎదుగుదలను చూసి ఓర్వలేని కొన్ని విషపురుగులు అబద్ధపు ప్రచారాలను ముమ్మరం చేసి తద్వారా పబ్బం గడుపుకోవాలనే వారి వంకర బుద్ధిని మరియు చిల్లర రాజకీయాలని మార్చుకోవాలని, లేనియెడల భవిష్యత్తులో తాము తీసుకోబోయే చర్యలకు బాధ్యులు కాక తప్పదని ఈ సందర్భంగా రాజీవ్ బాంబోతుల హెచ్చరించారు.